ములుగు రూరల్ : మహిళ నుంచి అర్జీ స్వీకరిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు భవేశ్ మిశ్రా, ఇలా త్రిపాఠి

భూపాలపల్లి రూరల్/ములుగు రూరల్, ఫిబ్రవరి 26 : ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలని భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు భవేశ్ మిశ్రా, ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సోమవారం ఆయా కలెక్టరేట్లలో నిర్వహించిన ప్రజావాణికి హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా భూపాలపల్లిలో డబుల్ బెడ్రూం ఇండ్లు, భూ సమస్యలు, పెన్షన్ కోసం 52 దరఖాస్తులు వచ్చాయని, ములుగులో రెవెన్యూ శాఖకు సంబంధించి రెండు, మరో శాఖకు చెందిన ఒక అర్జీ రాగా వాటిని సంబంధిత అధికారులకు పంపించామని వారు తెలిపారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని, దరఖాస్తు తిరస్కరణకు గురైతే సంబంధిత వ్యక్తికి సమాచారమివ్వాలని అధికారులకు సూచించారు. కాగా, మేడారం మహా జాతరను విజయవంతం చేసిన అధికారులను ములుగు కలెక్టర్ అభినందించారు. అంచనాలకు మించి భక్తులు వచ్చినప్పటికీ సమర్థవంతంగా విధులు నిర్వర్తించారన్నారు. మేడారం పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ములుగు అదనపు కలెక్టర్ వేణుగోపాల్, వివిధ శాఖల అధికారులు పాణిని, శ్రీపతి, అల్లెం అప్పయ్య, తుల రవి, అజయ్ కుమార్, రాజ్ కుమార్, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉండాలి

- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 26 : ప్రజలు, బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా చర్యలు చేపట్టాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్‌లో ఆయన 16 మంది నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరిచి బాధితులకు న్యాయం చేయాలని, భరోసా కల్పించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 26 : మండలంలోని ఇప్పలపల్లికి చెందిన కూతురు మధూకర్ (46) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై మాధవ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. కొంత కాలంగా మధూకర్ మద్యానికి బానిసై తరచూ గొడవ పడుతుండేవాడు. గతంలో మూడుసార్లు పురుగుల మందు తాగి ఆత్మహత్యా ప్రయత్నం చేయగా కుటుంబ సభ్యులు కాపాడారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి ఇంట్లో గొడవ పడి మద్యం మత్తులో పురుగుల మందు తాగగా చికిత్స కోసం చిట్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి కుమారుడు రాహుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted PRO's for Degree and Junior College Admissions (20 years Experience) Cont: **8121554649, 9391660036.** NTW-323172

★Urgent Requirement for ICIC, HDFC, AXIS, INDUSIND Bank's Loans. Need Exp. & Fresher Female Tele-Callers, Sal+Inc. etc., Job Location: HNK, Cont: **+91 8712312528.** NTW-5693

★**హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319443

B.SC NURSING ADMISSIONS

★B.Sc, Nursing (Boys & Girls) Admissions are Available 2023-2024, at MEDHA INSTITUTE of Nursing & Diagnostic Sciences, Near Relief Hospital, Paidipally, Warangal. NO EAMCET, NO NEET Only 10+2. Contact (or) Whatsapp: **8801456289 & 7675882992.** NTW-0353

PLOT FOR SALE

★2 ఎకరాల 23 గుంటల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. రామప్ప గుడికి 1.5 kms సమీపంలో, వెంకటాపూర్, ములుగు (D), వరంగల్. సంప్ర: 8686589800. NTW-323173

★**హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ,** బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892

CHANGE OF NAME

★I, **THOTA NEELIMA, W/o. RAVI THOTA,** R/o. Flat No. 301, Jaganmatha White House Apartments, Pochamma Maidan, Warangal-506002, Changed my name as **GANDHAM NEELIMA, W/o. RAVI THOTA.** Hence forth I shall be called as **GANDHAM NEELIMA, W/o. RAVI THOTA** for all the Purpose. NTW-00

CHANGE OF NAME

★I, **MUMTAZ BEGUM, R/o. 7-5-1,** Machili Bazar, Hanamkonda, Warangal, TS. I have Changed My Husband Name from ZAHOOR AHMED KHAN to Late. SK ZAHOOR AHMED. NT-311959

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి



సమావేశంలో మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర
- ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 26 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం పరకాలలోని గండ్ర స్వగృహంలో మొగుళ్లపల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని బాధపడొద్దని, గెలుపోటములు సహజమన్నారు. తాను ఎల్లప్పుడూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలు వెల్లడించారు. సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు బలూగూరి తిరుపతిరావు, జడ్పీటీసీ జోరుక సదయ్య, వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్‌రావు, చదువు అన్నారెడ్డి, కొడారి రమేశ్, నరహరి వెంకట్‌రెడ్డి, బెల్లంకొండ శ్యాంసుందర్‌రెడ్డి, మోటె ధర్మారావు, కొనుకటి అరవింద్‌రెడ్డి, గాలి చంద్రమౌళి, నైనకంటి ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, రవి, మోహన్‌రావు, అశోక్, శివాజీ పాల్గొన్నారు.

జీపీలను పట్టించుకునేదెప్పుడు?

జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి

మాట్లాడుతున్న పూనెంసాయి

వెంకటాపురం (నూగూరు), ఫిబ్రవరి 26 : జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీలను ఎప్పుడు పట్టించుకుంటారని గోండ్వానా సంక్షేమ పరిషత్ (జీఎస్పీ) రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడారం జాతర నిర్వహణలో అనేక లోపాలు తలెత్తినట్లు ఆయన ఆరోపించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. జాతర విధుల పేరుతో అధికారులు, పంచాయతీ కార్యదర్శులను పెద్ద మొత్తంలో డ్యూటీలు వేసినప్పటికీ సరైన సౌకర్యాలు కల్పించలేకపోయారని ఆరోపించారు. గతకొన్ని రోజులుగా గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులు నిలిచిపోయాయన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకుడు వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా వ్యాప్తంగా 20 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- హాజరుకానున్న 3,547 మంది విద్యార్థులు
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

అధికారులతో సమీక్షిస్తున్న భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 26 : జిల్లాలో పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో విద్య, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, సమాచార, మున్సిపల్, విద్యుత్, వైద్య, రవాణా, పోస్టల్, ఆర్టీసీ అధికారులతో పది పరీక్షలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లాలోని 117 ఉన్నత పాఠశాలలకు చెందిన 3547 మంది విద్యార్థులు 20 కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని, వీరిలో 1781 మంది బాలురు, 1766 మంది బాలికలున్నారని తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, దగ్గరలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. సరైన సమయంలో పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకునేలా అదనపు బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం ఆర్బీఐ ముద్రించిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ నరేశ్‌కుమార్, డీఈవో రాంకుమార్, డీపీఆర్వో శ్రీనివాసరావు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

డీఈవో రాంకుమార్

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్సీసీసీఆర్ కన్సల్టెంట్ దేవయ్య

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 26 : విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని, ఇందుకోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషిచేయాలని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ జిల్లా నోడల్ అధికారి, డీఈవో ఎన్ రాంకుమార్ అన్నారు. సోమవారం భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు పరీక్ష పర్వ్ 6.0 అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్సీసీసీఆర్ కన్సల్టెంట్ ఏ దేవయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఏ రంగాన్ని కొరుకుంటున్నారో తెలుసుకొని ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ కిషన్‌రావు, ప్రోగ్రాం అనుసంధానకర్త, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న ఆదివాసీ మహిళలు

ఐటీడీఏ పీవో బదిలీని నిలిపివేయాలి

- రోడ్డుపై బైఠాయించి ఆదివాసీ మహిళల నిరసన

ఏటూరునాగారం, ఫిబ్రవరి 26 : ఐటీడీఏ పీవో అంకిత్ బదిలీ రద్దు చేయాలని కోరుతూ నాయకపోడు సేవా సంఘం, తుడుం దెబ్బ, ఆదివాసీ మహిళా సంక్షేమ పరిషత్, తదితర మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఆదివాసీ మహిళా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షురాలు బోదెయిన స్వాతి, ప్రధాన కార్యదర్శి చేల శమంతకమణి,గౌరవ అధ్యక్షురాలు బడే సులోచన మాట్లాడుతూ ప్రభుత్వం అకారణంగా పీవోను బదిలీ చేస్తుందని, ఏజెన్సీలో మంచిగా పనిచేసే పీవోను బదిలీ చేయడం తగదన్నారు. మంత్రి సీతక్క, కలెక్టర్ వెంటనే స్పందించి బదిలీని నిలిపివేయాలని కోరారు. అనంతరం ఏఏవో సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కోరం పుష్ప, పీరీల సుమలత, ఆగబోయిన గౌతమి, పొడెం అరుణ, వాసం జమున పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

రేగొండ: సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి సామ్యేల్

మహదేవపూర్/ పలిమెల/ టేకుమట్ల/ రేగొండ/ గణపురం/ కాటారం, ఫిబ్రవరి 26 : గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మహదేవపూర్, పలిమెల, టేకుమట్ల ఎంపీపీలు బన్సోడ రాణీబాయి, కుర్స బుచ్చక్క, రెడ్డి మల్లారెడ్డి, రేగొండ మండల ప్రత్యేకాధికారి సామ్యేల్, ఎంపీపీ పున్నం లక్ష్మి, గణపురం ఎంపీపీ కావటి రజిత, కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయా మండల పరిషత్ కార్యాలయల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులతో వేసవి నేపథ్యంలో గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణ చర్యలపై వారు సమీక్షించారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను వెంటనే గుర్తించి ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎక్కడెక్కడ బోర్లు, చేతిపంపులు అవసరమవుతాయో గుర్తించాలన్నారు. సమావేశాల్లో మహదేవపూర్ జడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి తహసీల్దార్ కృష్ణ, ఎంపీవో ప్రసాద్, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ వినయ్, ఎంపీటీసీలు ఆకుతోట సుధాకర్, మంచినీళ్ల దుర్గయ్య, పంచాయతీ కార్యదర్శులు సమ్మయ్య, మంజూర్, దామోదర్‌రెడ్డి, సతీశ్, సృజన్, అంజలిరెడ్డి, పలిమెల తహసీల్దార్ హేమ, ఎంపీవో ప్రకాశ్‌రెడ్డి, ఎంపీటీసీ కల్యాణి, ఏపీవో సునీత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయిరాం, టేకుమట్ల జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, మండల స్పెషలాఫీసర్ శైలజ, ఎంపీడీవో అనిత, ఎంపీవో సురేశ్, రేగొండ ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, ఎంపీవో రాంప్రసాద్, గణపురం ఎంపీడీవో భాస్కర్, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ ప్రశాంత్, వైస్ ఎంపీపీ అశోక్, కో ఆప్షన్ మెంబర్ చోటే మియా, ఎంపీటీసీలు సాగర్, సుదర్శన్, మలహల్‌రావు, కాటారం తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, ఎంపీవో ఉపేంద్రయ్య, జీపీ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాం పరిశీలన

ములుగురూరల్, ఫిబ్రవరి 26 : ములుగు కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదాంను సోమవారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఈవీఎం మొదటి దశ(ఎఫ్ఎల్‌సి) కమిషనింగ్‌ను ఆయన రాజకీయ పార్టీల నాయకులతో కలిసి నిర్వహించారు. ఆయన వెంట తహసీల్దార్ విజయ్‌భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఈవీఎంలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్

కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

బాల్య వివాహాలు చేస్తే చర్యలు

కాటారం, ఫిబ్రవరి 26 : బాల్య వివాహాలు చేస్తే చర్యలు తప్పవని మహదేవపూర్ సీడీపీవో రాధిక అన్నారు. మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో బాల్య వివాహం జరుగుతున్నదనే సమాచారంతో సోమవారం జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకటస్వామితో కలిసి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వధూవరులకు, వారి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బాలికను బాలల సంక్షేమ సమితి ఎదుట హాజరు పరిచి వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని సీడీపీవో తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ, చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ తిరుపతి, డీసీపీయూ కౌన్సిలర్ శైలజ, మాజీ సర్పంచ్ రాహుల్, అంగన్‌వాడీ టీచర్ అన్నపూర్ణ, కానిస్టేబుల్ వేణు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దేవాదుల పంపింగ్

కన్నాయిగూడెం, ఫిబ్రవరి 26 : మండలంలోని దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులోని మోటర్ల ద్వారా నిరంతరాయంగా గోదావరి నీటి పంపింగ్ కొనసాగుతోంది. సోమవారం మూడు మోటర్ల ద్వారా 830 క్యూసెక్కుల నీటిని భీంఘనపురం రిజర్వాయర్‌కు తరలించినట్లు నీటిపారుదల శాఖ డీఈ శరత్ తెలిపారు. దేవాదుల వద్ద నీటిమట్టం 79.10 మీటర్లుంది.

రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలి

కృష్ణకాలనీ : అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 26 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని సీపీఐ భూపాలపల్లి పట్టణ కార్యదర్శి సొత్కు ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఢిల్లీలో ధర్నా చేస్తున్న రైతులపై మోదీ ప్రభుత్వం దాడి చేయడాన్ని నిరసిస్తూ సోమవారం అంబేద్కర్ సెంటర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, తెలంగాణ వ్యవసాయ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటి చంద్రమౌళి మాట్లాడారు. హర్యానా ప్రభుత్వం రాష్ట్ర సరిహద్దుల్లో పోలీస్ బలగాలను మోహరించి లాఠీచార్జి, భాష్పవాయువు, రబ్బర్ బుల్లెట్లు, ఇనుప కంచెలు వేసి రైతులపై దాడి చేయించిందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. నాయకులు క్యాతరాజు సతీశ్‌కుమార్, నూకల చంద్రమౌళి, వేముల శ్రీకాంత్, పీక రవి, వెంకటేశ్, లావణ్య, వెంకటేశ్వర్లు, గోలి లావణ్య, సాబీర్, రమేశ్, వనిత, యాకూబ్‌పాషా, రమేశ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

ములుగు కలెక్టరేట్ ఎదుట ధర్నా

ములుగు రూరల్ : రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ములుగు కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ వెంటనే రైతులకు కనీస మద్దతు ధర చట్టం తీసుకురావాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ముత్యాల రాజు, బండి నర్సయ్య, అమ్జద్‌పాషా, ఇంజం కొమురయ్య, శ్యాంసుందర్, నటరాజ్, రమేశ్, రాకేశ్, మహేందర్, రాజయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి పత్తి కొనుగోళ్లు

ములుగురూరల్, ఫిబ్రవరి 26 : పత్తి కొనుగోళ్లు నేటి (మంగళవారం) నుంచి ప్రారంభించనున్నట్లు ములుగు మార్కెట్ కార్యదర్శి సుచిత్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించి పత్తిని జిన్నింగ్ మిల్లులకు తరలించాలని ఆమె సూచించారు.

అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

మెడికల్ కాలేజీ స్థలానికి

హద్దులు ఏర్పాటు చేయాలి

గణపురం, ఫిబ్రవరి 26 : మెడికల్ కళాశాల స్థలానికి హద్దులు ఏర్పాటు చేసి, త్వరగా ప్రహరీ నిర్మించాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. సోమవారం మంజూర్‌నగర్ రామప్ప కాలనీని ఆనుకొని ఉన్న 22 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆర్‌అండ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎత్తు పల్లాలుగా ఉన్న భూమిని చదును చేసి బౌండరీలు ఏర్పాటు చేసి, టెండర్ నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ ఈఈ సూచనలు తీసుకొని నీరు నిల్వకుండా కాలువ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ రమేశ్‌బాబు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు

గద్దెల వద్ద పారిశుధ్య పనులు

తాడ్వాయి, ఫిబ్రవరి 26 : సమ్మక్క-సారలమ్మ గద్దెల ఆవరణలో సోమవారం పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. భక్తులు సమర్పించిన కానుకలు, బెల్లం, కొబ్బరి నీళ్లతో గద్దెల ప్రాంగణం పేరుకుపోయింది. దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా డీపీవో వెంకయ్య ఆధ్వర్యంలో సిబ్బంది పనులు చేస్తున్నారు. సేకరించిన బెల్లాన్ని ట్రాక్టర్‌లో డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 26 : పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఐదు నెలల పాటు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుద్యోగులకు హనుమకొండలోని షెడ్యూల్డ్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ ద్వారా ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వచ్చేనెల 6 వరకు www.tsstudycircle.co.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన వారికి 10న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు భోజన వసతితో కూడిన శిక్షణ ఇవ్వనున్నామని, ఈ అవకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

హెచ్‌పీఎస్‌లో ప్రవేశాలకు..

ములుగు రూరల్, ఫిబ్రవరి 26 : హైదరాబాద్ బేగంపేట పబ్లిక్ స్కూల్‌లో 1వ తరగతిలో ప్రవేశానికి ఎస్సీ బాల బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి లక్ష్మణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 12 వరకు కార్యాలయ వేళల్లో దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు 1-6-2017 నుంచి 31-05-2018 వరకు జన్మించి ఉండాలని, కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు (విద్యార్థితో పాటు తల్లిదండ్రులవి), పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, మొబైల్ నంబర్ ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతం వారికి రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతం వారికి రూ. 2 లక్షల ఆదాయ ధ్రువీకరణ పత్రం ఉండాలని లక్ష్మణ్ సూచించారు.

బొమ్మాపూర్‌లో 'లక్ష్మీదేవర' బోనాలు

మహదేవపూర్, ఫిబ్రవరి 26 : మండలంలోని బొమ్మాపూర్ లక్ష్మీదేవర ఆలయంలో సోమవారం బోనాలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

28న జాబ్‌మేళా

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 26 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పించేందుకు ఈనెల 28న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల (పాత ప్రగతి భవన్)లో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి అరూరి శ్యామల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ్ లై